విలేకరులు కావలెను

రన్ న్యూస్ తెలుగు దినపత్రిక

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 94932 79768

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL సంపుటి : 1 సంచిక : 188 మంగళవారం 7 ఏప్రిల్ 2026 ఎడిటర్ : దాసరి మధుసూధన్ పేజీలు :4 వెల : 4/-


## అభివృద్ధి దిశగా విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సత్కరం

**చర్ల ఏప్రిల్ 6 (రన్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పరిధిలో ఉన్న ఆర్. కొత్తగూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి సంయుక్తంగా విశేష కృషి చేసారు. ఇందుకు గ్రామ ప్రజలు సోమవారం శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు ఉండాలనే లక్ష్యంతో ఉపాధి హామీ (ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్) నిధులతో ఇప్పటికే 11 సిమెంట్ రోడ్లను నిర్మించారు. ఇందులో ఐతం రాజు ముత్తమ్మ ఇంటి నుండి మల్లం నర్సింహ ఇంటి వరకు గుంతలతో విపరీతం ఇబ్బంది పడుతున్న ప్రజలకు సుమారు 103 అడుగుల సిమెంట్ రోడ్ వేయటం విశేషం. అదనంగా పంచాయతీ నిధులతో మరో రెండు రోడ్ల పనులను పూర్తి చేసి, గ్రామ రవాణా సౌకర్యాలను మెరుగుపరిచారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నిరంతరం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీధి దీపాల ఏర్పాటు ద్వారా గ్రామాన్ని వెలుగుల మయం చేస్తూ, ప్రజలకు సురక్షిత వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఈ మార్పులతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. దశాబ్దాలుగా ఉన్న రోడ్ల సమస్యలు తీరడం, గ్రామం శుభ్రంగా మారడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి, గ్రామ ప్రాముఖ్యతను పెంచడంతో పాటు, పంచాయతీకి శాశ్వత ఆదాయ వనరులను సమకూర్చే దిశగాచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వారపు సంత ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇటీవల నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' సభలో సర్పంచ్ రవికుమార్, కార్యదర్శి శోభారాణి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి సంత అవసరాన్ని



వివరించి, అవసరమైన అనుమతుల కోసం వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యుడు కారం సుధాకర్ అందిస్తున్న సహకారాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. పాలకమండలి, అధికారుల సమన్వయం మరియు ప్రజల మద్దతుతో ఆర్. కొత్తగూడెం గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా మారుతోంది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల ఆధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**వరంగల్: 6 ఏప్రిల్ 2026 రన్ న్యూస్**రాష్ట్ర ప్రధాన ఎన్నికల ఆధికారి సుదర్శన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హన్మకొండ జిల్లాలో పర్యటన నిమిత్తం హన్మకొండ కలెక్టరేట్‌కు చేరుకున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికలాధికారిని కలెక్టర్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ హన్మకొండ కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి,తదితరులు ఉన్నారు.

### బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మంగపేట, ఏప్రిల్ 6 ( రన్ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును మలిచే శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా నిలుస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సోమవారం మంగపేట మండలంలో రావుల జానకిరావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ స్థాపన లక్ష్యాలు, సిద్ధాంతాలు దేశ అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు యర్రంగారి వీరన్ కుమార్, మండల కార్యదర్శి గుండారపు రోహిత్ కుమార్, బూత్ అధ్యక్షులు సంగోజు ఆదినారాయణ, అరకాల రామారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో

వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను విడుదల



**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** సోమవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసి డా. నిధి మీనాతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వేడి గాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగాతీసుకోవాలనితెలిపారు. అలాగే బయటకు వెళ్లే కార్మికులు, డ్రైవర్లు వంటి వారు టోపీలు ధరించడం ద్వారా తమను తాము రక్షించుకోవాలని సూచించారు.

## పెద్దపెల్లి గ్రామంలో పడవ రేవు పాట 3 వ సారి మళ్లీ వాయిదా

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు ఎంపీడీవో ఈదయ్య

**చర్ల ఏప్రిల్ 6 (రన్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న పెద్దపెల్లి గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన మొదటి, 2వ పడవ రేవు వేలంపాట వాయిదా పడగా, సోమవారం 3వ సారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య పాల్గొన్నారు. మొదట నిర్వహించిన వేలంపాటలో పాటదారులు రూ. 7 లక్షల 60 వేల వరకు ధర పలికినప్పటికీ, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రాకపోవడంతో ఆ వేలం వాయిదా పడింది. అనంతరం సోమవారం నిర్వహించిన 3వ వేలంపాటలో భీమరాజు రూ. 7 లక్షల 90 వేల వరకు పాట పాడారు. అయినప్పటికీ, మద్దతు ధరకు చేరుకోకపోవడంతో ఈ వేలంపాట కూడా మళ్లీ వాయిదా పడింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ, ఈరోజు అత్యధికంగా పాట పాడిన వ్యక్తి డిపాజిట్‌ను గ్రామపంచాయతీలోనే ఉంచుతామని, మిగిలిన వారి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తామని తెలిపారు. అలాగే, ఎక్కువ పాట పాడిన వ్యక్తి వివరాలను రెండు రోజుల్లో డీపీవో అధికారికి పంపిస్తారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 4వ సారి వేలంపాట నిర్వహించే అవకాశం ఉండదన్నారు. మొదటి, రెండోసారి పాటలలో ఎవరైతే ఎక్కువ ధర పలికారో వారికి రేవు హక్కులు ఇవ్వాలని





డీపీవో ఆదేశిస్తే, వారికి కేటాయిస్తామని తెలిపారు. పాటదారులు డీపీఓ సూచనల మేరకు మళ్లీ వేలంపాట 3వ సారి నిర్వహించమని పేర్కొంటే పాట మళ్ళీ పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సామ్రాజ్యం, సర్పంచ్ కనితి రామకృష్ణ, ఉప సర్పంచ్ భూపతి రాజు నరసింహారాజు, భూపతి నారాయణరాజు, వార్డు సభ్యులు, గ్రామస్థులు, పాటదారులు పాల్గొన్నారు.లరి

## అశోక కాలనీలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం..

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని దంపతులు..

**హనుమకొండ రన్ న్యూస్** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57వ డివిజన్ పరిధిలోని అశోక కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణితో నాయిని నీలిమ రెడ్డి తో కలిసి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీ పెద్దలు, శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు కాలనీవాసులు ఏకమై, ఆత్మీయతతో ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి ఆలయం కట్టుకోవడం మా అశోక కాలనీ ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు సీతారామాంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి



దాతలుగా వస్తువు రూపేనా ధన రూపేనా సహాయ సహకారాలు అందించిన భక్తులకు కాలనీవాసులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు దేవాలయమును రాతి కట్టడంతో అనతి కాలంలోనే నిర్మించుకుంటామని అన్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి అనుగ్రహంతో కాలనీ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో వడగండ్ల వర్షం వేల ఎకరాల్లో వరి పంట నష్టం.

**సిరికొండ (రన్ న్యూస్) నిజామాబాద్ జిల్లా.** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాటిపల్లి, చీమనుపల్లి, పందిమడుగు, కొండూరు, పెద్దవాల్గోట్ గ్రామాల్లో పంట నష్టం చోటుచేసుకుంది.అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం తాటిపల్లి 700 ఎకరాలు, చీమనుపల్లి 50, పందిమడుగు 60, పెద్దవాల్గోట్ 190, కొండూరు 180 ఎకరాలు కలిపి మొత్తం సుమారు 1180 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించారు.రైతు వారీగా పూర్తి వివరాలు సేకరించి నివేదికను పై అధికారులకు పంపించి, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని



అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఎంఏవో నర్సయ్య, ఏఈఓ నిఖిల్, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి.

ముందస్తు అడ్మిషన్ లను అరికట్టాలి.

సమ్మర్ క్లాసులు నిర్వహించే కాలేజ్ ల పర్మిషన్లు రద్దు చేయాలి.




**మిర్యాలగూడ రన్ న్యూస్** ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున. జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి అధ్యక్షత అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం మిర్యాలగూడ జ్యోతిరావు పూలే భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల విషయంలో తీవ్ర అవ్యవస్థ నెలకొన్నది. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ ఆచరణలో మార్పు కనిపించడం లేదు. ఫీజు నియంత్రణ చట్టం డ్రాఫ్ట్‌ను ప్రజల అభిప్రాయాల కోసం విడుదల చేయాలని నిర్ణయించినప్పటికీ, అది ఇప్పటివరకు బయటకు రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అలాగే స్కూళ్ల బేస్ ఫీజును ఖరారు చేయడానికి అవసరమైన డేటా సేకరణలో కూడా జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే ఫీజులను అధికంగా పెంచి, యూనిఫార్మ్స్, పుస్తకాలు పేరుతో అదనపు భారాన్ని తల్లిదండ్రులపై మోపుతున్నాయి. ఇది సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక భారంగా మారింది.

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రములోని యూనియన్ బ్యాంకు ముందు ఆత్మీయత సేవా సొసైటి




**జయశంకర్ భూపాలపల్లి రన్ న్యూస్** ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో దాతల సహకారముతో ఈ ఎండాకాలం లో బాటసారుల ప్రయాణికుల దప్పిక తీర్చుడానికి చలివేంద్రమును ట్రాఫిక్ ఏసిపి సతీష్ బాబు సార్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్ ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతికుమార్ ఉపాధ్యక్షులు పైండ్ల తిరుపతి కోశాధికారి బండి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి పాదం కుమారస్వామి సహాయ కార్యదర్శి కర్ర శ్రీనివాస్, సభ్యులు దేవేందర్ రమేష్ ,షాకీర్, రప్ సింగ్ సంతోష్ ఇతరులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమము పట్ల బాటసారులు, ప్రయాణికులు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగినది.

### సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

టీఎస్ టీడబ్ల్యూటీయూ డిమాండ్



**మంగపేట, ఏప్రిల్ 6 ( రన్ న్యూస్) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే (కుల గణన) 2024 నవంబర్లో ప్రారంభమైంది. ఈ సర్వేలో 60 ప్రశ్నలతో కూడిన ప్రొఫార్మాను ఉపాధ్యాయులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించి పై అధికారులకు అందజేశారు. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లుగా నియమించారు. సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు రూ. 10,000, సూపర్వైజర్లకు రూ. 15,000 చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, సర్వే పూర్తయి ప్రభుత్వానికి అవసరమైన సమాచారం అందించిన తర్వాత కూడా ఇప్పటి వరకు వారికి రెమ్యునరేషన్ చెల్లించకపోవడం బాధాకరమని టీఎస్ టీడబ్ల్యూటీయూ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బా రవి పేర్కొన్నారు. అడ్డా కూలీలు కూడా రోజు మొత్తం పని చేసి సాయంత్రం తమ పారితోషికం పొందుతారని, కానీ తెలంగాణలో పని చేసిన ఉపాధ్యాయులకు ఆ పరిస్థితి లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ప్రాంతాల్లో పని చేసిన డేటా ఆపరేటర్లకు చెల్లింపులు జరిపి, బడి సమయానికి ముందు మరియు తర్వాత ప్రతి ఇంటికి తిరిగి సమాచారం సేకరించిన ఉపాధ్యాయులను విస్మరించడం తగదని విమర్శించారు. అందువల్ల, సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు రావలసిన రెమ్యునరేషన్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతు కు ఇచ్చే సబ్సిడీలు, మహిళా రుణాలపై ఆరా

**మార్కెట్ యార్డ్ షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి టెక్కె ప్రాంతంలో మంత్రి ఫరూక్ ఆకస్మిక తనిఖీ**

**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతంలో ఉన్న వివిధ సహకార సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా మహిళా సహకార్, శిల్పా రైతు సమాఖ్య మరియు నంది రైతు సమాఖ్యలను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ స్వయంగా తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్ షాపులన్నింటినీ కలియ తిరుగుతూ, రైతులకు అందిస్తున్న సబ్సిడీలు,మహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు, సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ షాపుల లీజు గడువు ముగిసినందున, వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డ్‌కు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. "ప్రస్తుతం ఒక్కో షాపుకు కేవలం రూ. 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు, ఇది వాస్తవ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ. ఇదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న షాపుల అద్దె రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు ఉందని . ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని, లీజుదారులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారుఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని . టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని . ప్రస్తుతం ఇక్కడ ఒక్కో షాపుకు కేవలం ₹2,700 మాత్రమే అద్దె చెల్లిస్తుండటం గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రైవేటు షాపుల బాడుగలు ₹15,000 నుండి ₹20,000 వరకు పలుకుతున్నాయని . ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడం వల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలిపారు . కాబట్టి,



లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డ్ అధికారులకు హ్యాండోవర్ చేయాలని. అదేవిధంగా, రైతులకు ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు అందే రుణాలు & ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా అధ్యక్షుల, నియామకం.



**రన్ న్యూస్ :కామారెడ్డి జిల్లా.** భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ తరుపున, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా, వడ్ల చంద్రకళ నియమితులైన సందర్బంగా, సంస్థ నాయకులు, హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కొల శివ రామ కృష్ణ,, మాతృ శక్తి విభాగం లో, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్, సింగం భాను, ఇరువురి అధ్యర్యంలో, జరిగిన ఈ నియామకం, సంస్థ కు మరింత బలం చేకూరుస్తుందని, వారు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వడ్ల చంద్రకళ, మాట్లాడుతూ, హిందూ సమాజ సమస్యల పై, ద్రుష్టి సారించి, అవసరమైతే, దర్న, కార్యాక్రామాలు, కూడ నిర్యాహించి, ప్రజల హక్కుల కోసం, పోరాడతామని, తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో, సంస్థ ను బలోపేతం చేస్తూ, యువతను పెద్ద సంఖ్యలో, సంస్థ లో చేర్చేందుకు, కృషి చేస్తానని పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ తన బాధ్యతలను సమర్ధంగా నిర్యహిస్తానని, హిందూ ధర్మ పరి రక్షణ, సామజిక సేవ, విశేషంగా చేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో సంస్థ కార్యాక్రామాలను విస్తరించి, మరింత మంది సభ్యులను కలుపుకొని ముందుకు వెళ్తానని తెలిపారు.

## నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఉచిత మంచినీటి పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లిహరిబాబుఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ & మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, కూలీలు,సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఆయనప్రత్యేకంగాఅభినందించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం నిరంతరాయంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, మార్కెట్ యార్డ్ పాలక మండలిసభ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** 36 వ డివిజన్, చింతల్ పోచమ్మ గుడి ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు శ్రీ కైరాంకొండ నారాయణ స్వామి, బీజేపీ తరపున మూడు సార్లు కౌన్సిలర్‌గా సేవలందించిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆయన బీజేపీలో సేవలందించిన కాలంలో సుమారు ఇరవై సంవత్సరాల క్రితం పార్టీకి సేవ చేసిన సీనియర్ కార్యకర్తలు మరియు నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలకు చల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న బీజేపీ మండల మరియు డివిజన్ నాయకులకు ఆడెపు వెంకటేశ్ పేరు పేరున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా, ఈ డివిజన్‌లో పార్టీని బలపరచడంలో కృషి చేస్తున్న కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనపాటి ఎల్లయ్య, కొప్పుల శ్రీనివాస్, బంక రాజకుమార్, శాకమూరి నవీన్, అకరపు శేఖర్, తాటికొండ వెంకటేశ్వర్లు, మనపాటి నవీన్,



మేడిశెట్టి శివకుమార్, బోయిన భాను, ఎమ్. డి.ఫెరోజ్, అన్వర్, చామంతుల కృష్ణ, పెసారు వెంకన్న, పైడి, రాజేందర్, గరే యాకన్న, అనుమానుల బిక్షపతి, కుసుమ రమేష్, కనుకుంట్ల రాజేందర్, వనం మహేష్, వనం కుమారస్వామి, యాదగిరి, కాగితాల వినయ్, పంజాపోయెనా దేవేందర్, అజమేరా వీరన్న, జహూర్, రాములు, గుండేటి వీరాస్వామి, రాగూపతి, రమేష్, కృష్ణ మరియు డివిజన్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వాజేడు, ఏప్రిల్ 6 (రన్ న్యూస్):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఎగురవేసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు పెద్ది జగపతి బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, సీనియర్ నాయకులు సాగి సీతారామరాజు, సంద్ర సోమరాజు, యాలం సుబ్బయ్య, ఎడ్జర్లపల్లి సర్పంచ్ అట్టం మమతతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందించడం అభినందనీయం

**మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల పట్టణంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ (ఎస్.హెచ్.జి.ఎస్) ప్రెసిడెంట్ సునీల్ కుమార్ మరియు 36 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ మరుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల రైతు బజార్ నందు ఏర్పాటు చేసిన కూరగాయలు మరియు నిత్యవసర వస్తువుల స్టాల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా, సొసైటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ & మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా తాజా కూరగాయలను కొనుగోలు చేసి, పట్టణ ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన, కల్తీ లేని వస్తువులను అందించాలనే సొసైటీ నిర్ణయం మరియు ప్రతి కొనుగోలు వస్తువులపై బహుమతులు అందించడం ఎంతో సాహసోపేతమైనది మరియు ప్రశంసనీయమైనదని తెలిపారు . వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఈ స్టాల్స్‌ను నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ నాణ్యమైన కూరగాయలను అందించేందుకు కృషి చేస్తున్న సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రయత్నానికి పట్టణ ప్రజలందరూ తమ మద్దతు తెలపాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతిప్రసాద్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్ నాగార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సుమలత , స్వామి నాయక్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమైక్య జనరల్ సెక్రటరీ సుధీర్, చంటి, సొసైటీ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ట్రెజరర్ శివచంద్రుడు,చంద్రబోస్ ,సతీష్, రఘునాథ్ రెడ్డి, వెంకటరమణయ్య, సాయిరాం, మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి భద్రత కోసం చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ 'జలధార' కార్యక్రమాన్ని

**తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభించారు.**

**రన్ న్యూస్ తాడిపత్రి అనంతపురం జిల్లా ప్రతినిధి** రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసం చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ 'జలధార' కార్యక్రమాన్ని తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభించాము. చెరువుల పూడికతీత, కాల్వలమరమ్మతులు, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణే ధ్యేయంగా ప్రతి ఎకరాకు నీరు, ప్రతి రైతుకు భరోసా కల్పించేలా జలధార కార్యక్రమాన్ని రూపొందించాం. నీటి సంరక్షణ కోసం ప్రజా ఉద్యమం ప్రారంభించాం. 60 వేల మంది సాగునీటి సంఘాలసభ్యుల సారథ్యంలోజరిగే ఈకార్యక్రమంలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామి కావాలి. 2024లో అనంతపురం జిల్లాలో 13.36 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు.సమర్థ నీటి నిర్వహణ ద్వారా 2.11 మీటర్ల మేర పెరిగి నేడు 11.25 మీటర్లకు చేరుకున్నాయి. నీరు ఉంటేనే అభివృద్ధి, పరిశ్రమలు, సంక్షేమం-సంపద. ఒకప్పుడు ఎడారిగా మారుతుంది అని అంతా భయపడిన




ఉమ్మడి అనంతపురం జిల్లా.నేడు నీటినిర్వహణ,సంరక్షణ చర్యలతోనే ఉద్యాన రంగంలో అగ్రగామిగా ఉంది. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, ప్రభుత్వ అధికారులు, సాగునీటి సంఘాలు కలిసి అడుగేసి రానున్న రోజుల్లో భూగర్భజలాలు ఎంపుతోరికార్డులు సృష్టించాలని పిలుపునిస్తున్నాను.

## దుర్గేశ్వరస్వామి ఆలయంపై ఆరోపణలు నిరాధారం

**: చైర్ పర్సన్ స్పష్టం.**



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** దుర్గేశ్వరస్వామి దేవాలయ నిర్వహణపై తనపై వస్తున్న ఆరోపణలను ఆలయ చైర్ పర్సన్ ఖండించారు. తన భర్తపై కొందరు కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.ఆరోపణలు నిజమని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని, కానీ అవి అసత్యమని తేలితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆలయ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భక్తిగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే పనిచేస్తున్నానని తెలిపారు.గత నాలుగు నెలలుగా ఆలయ అభివృద్ధి పనులకే పూర్తిగా కట్టుబడి ఉన్నానని, అవసరమైన చోట తన వ్యక్తిగత నిధులను కూడా వినియోగిస్తూ పనులు నిరంతరం కొనసాగించేలా కృషి చేస్తున్నానని వివరించారు. అయితే కొందరు అవగాహన లేకుండా లేదా ఉద్దేశపూర్వకంగా తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అవినీతి ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ అంశాన్ని మంత్రి, తమ నాయకుడు కొండా మురళీధర్ రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఇకపై కూడా ఇలాంటి ఆరోపణలు కొనసాగితే పరువు నష్టం దావా వేయడానికి వెనుకాడబోమని చైర్ పర్సన్ హెచ్చరించారు.ఈ విషయం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు కూడ చేయడం జరిగింది అని, మరల ఇటువంటివి జారితే ఊరుకోబోమని హెచ్చరించారు.

## కాల్వబుగ్గ బుగ్గ రామేశ్వరం ఆలయంలో చోరీ జరిగిన కేసులో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు నిందితులు అరెస్ట్.

**కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** నిందితుల నుండి 4 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నాం.రెక్కి చేసి మొత్తం 5 మంది నేరానికి పాల్పడ్డారు. మొత్తం 10 కిలోల వెండి దొంగలించారు. వీరి పై ఐడి అరాక్ కేసులు ఉన్నాయి.మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. మిగిలిన ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తాం. మిగిలిన ప్రాపర్టి ని రికవరీ చేస్తాం.టోల్ గేట్ లలోని సిసి టివి ఫుటేజిల టెక్నాలజీ ఆధారంగా ఈ కేసు ను ఛేధించాం. ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ జతీ.చీశీ: 46/2026, సెక్షన్ 331(4), 305(ఎ) దీచీూ కేసులో శ్రీ భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం, కాల్వబుగ్గ యందు 16/17.03.2026 వ తేదీ నాడు గుర్తు తెలియని దొంగలు దొంగతనానికి పాల్పడినారు. దొంగలను పట్టుకోవడానికి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డి.యస్.పి. జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు రూరల్ సర్కిల్ సి.ఐ. యం.చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు పిఎస్ యస్.ఐ. యు.సునిల్ కుమార్, ఉలిందకొండ పిఎస్ యస్.ఐ లతో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేశారు. దొంగతనానికి సంబంధించి ఇద్దరు నిందితులు. అర్జున్ పూనం కుంబ్వార్ (పుణె, మహారాష్ట్ర), అక్షయ్ జైసింగ్ ఠాకూర్ (చించ్వడ్, మహారాష్ట్ర) లను 05.04.2026 వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు అరెస్టు చేయడం జరిగినది.నిందితులు తమ సహచరులు జెర్నల్, అమిత్, బజరంగి లతో కలిసి ఈ నేరము చేసినట్లు అలాగే నెల్లూరు జిల్లా, దుత్తలూరు పోలీసు స్టేషన్ పరిధిలో నర్రవాడ ఎల్లమ్మ గుడిలో దొంగతనం, ఇతర దొంగతనాలు ఇంకా ఏమైనా చేసినారా అని విచారణ చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న చోరీ కాబడిన వస్తువులు: వెండి నాగాభరణం ముక్కలు, వెండి సింహం విగ్రహ



ముక్కలు, అమ్మవారి పీటం ముక్క, ధారా పాత్ర, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు: పెద్ద బోల్ట్ కట్టర్, స్క్రూ డ్రైవర్లు, గ్లౌజులు, నిందితుల వాహనం: వీఎ14జీ=4662, నిందితుల మొబైల్ ఫోన్లు విచారణలో ముఖ్యాంశాలు: నిందితులు ఆలయాల పరిసర ప్రాంతాలను గూగుల్ మ్యాప్ ద్వారా గుర్తించి, రాత్రి సమయంలో తాళాలు కట్ చేసి దొంగతనాలు చేశారు. సీసీటీవీ ఫుటేజ్,ఇతర సాంకేతిక సాక్ష్యాదారాలతో నిందితుల ప్రమేయం నిర్ధారించబడింది. తదుపరి చర్యలు: మిగిలిన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కేసు ను త్వరత గతిన ఛేదించిన కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ని , కర్నూల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ఎమ్. చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు, ఉలిందకొండ, కె.నాగలపురం, కర్నూలు తాలూకా ఎస్.ఐ. లు యు.సునిల్ కుమార్, ఎ.ధనుంజయ, ఎ.అఖిల్, పి.మోహన్ కిషోర్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జి.ప్రతాప్ కుమార్, ఆర్.సుబ్బరాయుడు, స్టేషన్ కానిస్టేబుల్ ఎస్.సమీర్, కిరణ్, మద్దిలేటి, రవీంద్ర సింగ్, వెంకటరమణ, సోమేష్ లను కర్నూలు ఎస్పీ అభినందించినారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు. ప్రజలకు విజ్ఞప్తి: ఆలయాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.

## జలధార నీటి భద్రత - సాగునీటి సంగల బాధ్యత కార్యక్రమానికి హాజరైన

**కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి.**




**రన్ న్యూస్ జమ్మలమడుగు/కడప జిల్లా ప్రతినిధి** మైలవరం మండలం మైలవరం గ్రామం మ్యూజియం దగ్గర జలధార నీటి భద్రత - సాగునీటి సంగల బాధ్యత కార్యక్రమానికి హాజరైన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే పేరుతో ఏప్రిల్ 6 నుంచి జూలై 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుంది. నీటి సంరక్షణ భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం నాలుగు దశలో జరుగుతుంది.ఈ జలధార ప్రతి ఒక్క రైతు వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ మల్లికార్జున, డిస్ట్రిబ్యూటీ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి, జయరామిరెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు, నీటి సంఘంనాయకులు,ఎన్డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల 9వ వార్డులో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా 9వ వార్డు పరిధిలోని గుడిపాటి గడ్డలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర న్యాయశాఖ & మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. 9 వార్డ్ టీడీపీ ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలోని ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న 9 వార్డ్ టీడీపీ ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులును ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ అభినందించారు. వార్డు ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక ప్రజల విన్నపం మేరకు మంత్రి ఫరూక్ సహకారంతో ఈ సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని, వార్డులో ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున, బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్, మిడత వెంకటేశ్వర్లు, సింహాద్రి సురేష్ బాబు, పెద్ది మురళి, పి వై రామాంజనేయులు, మచ్చ సురేష్, మహబూబ్, పత్తి



సుబ్బయ్య, సంఘ బ్రహ్మం, గొల్ల శంకర్, సద్దాం హుస్సేన్, మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్, చలం బాబు, ఎల్లత్తల శ్రీనివాసులు, సంఘ రమణ, సంఘ జయంతి, తులసి, నీరజ, ప్రవళిక, నసీమా స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మరియు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.

**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీక్యాంపుకార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారియొక్కసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని .1) బిఎస్సీ నర్సింగ్ చేశాము. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉండవెల్లికి చెందిన సుధాకర్ రూ. 1 లక్ష 70 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు శరీన్ నగర్ కు చెందిన యశోద, నందిని లు ఫిర్యాదు చేశారు. 2) తీసుకున్న అప్పు కట్టినా కూడా ఇంకా అప్పు ఉందని ఎకరా పొలం స్వాధీనం చేసుకున్న భవాని గిడ్డయ్య పై చర్యలు తీసుకోవాలని గూడురు మండలం, గుడిపాడు కు చెందిన ఎర్రగిడ్డయ్య ఫిర్యాదు చేశారు. 3) లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బండిమెట్టకు చెందిన షేక్ ఫాతిమా ఫిర్యాదు చేశారు. 4) నా కుమారుడి కి నంద్యాలకు చెందిన కరీముల్లా గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 5 లక్షలు తీసుకోని మోసం చేశాడని కల్లూరు మండలం, దొడ్డిపాడు గ్రామం కు చెందిన ఖాజా హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 5) గుంటూరు కు చెందిన సత్తిబాబు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు, చిదంబరరావు స్ట్రీట్ కు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు. 6) మా స్థలాన్నిఆక్రమించి గొడవలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఆదోని, కార్వన్ పేటకు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు. 7) సేవ్ ఎర్త్ మనీ పేరుతో హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు పేపర్ లోప్రకటన ఇచ్చారు. హైదరాబాద్ కు చెందిన సనా ఉల్లా, చైతన్య, సయిదాబేగం, సత్యలు కలిసి కర్నూలు జిల్లాకు చెందిన 80 మంది (ఒక్కొక్కరి ) నుండి రూ. 12 వేల 500 తీసుకొని ల్యాప్ టాప్ లు ఇచ్చారు. క్యాంటీన్ లు ఏర్పాటు చేయించారు. రూ. 20 వేల జీతం ఇస్తామని చెప్పి మొదటగా నమ్మించారు.



కిరాణం సరుకులు పంపుతామని చెప్పి అందరికి మొత్తం రూ. 18 లక్షలు మోసం చేశారని పెద్దకడుబూరు మండలం, బసల దొడ్డి గ్రామం కు చెందిన హేమంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని పిలుపు

**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 06-04-2026** కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాదులో నిర్వహించనున్న తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో వారికి అండగా నిలవడానికి కల్వకుంట్ల కవిత నూతన పార్టీని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. సబండ వర్గాల ప్రజల అభివృద్ధికి జాగృతి పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి పవన్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ నమ్మి జగదీష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, మహిళా విభాగం జిల్లా



అధ్యక్షురాలు కిలారు మాధవి, నాయకులు రాంజీ, సోడియం వెంకట్, నరేష్, వెంకట్ రెడ్డి, విజయ్, ఆదినారాయణ, దుర్గాప్రసాద్, లాలు, రాజమణి రమణ, రామ సీత, లత, లలిత, బుజ్జి, పార్వతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణతో భూగర్భ జలాల పెంపుదలపై దృష్టి

నీటి ఎద్దడి నివారణకు జలధారజలహారతి కీలకం

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్

**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** రాష్ట్రంలో నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధారజలహారతి" కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం పాణ్యం మండలం సుగాలిమెట్ట గ్రామంలో నిర్వహించిన "జలధార నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికగా కొనసాగుతుందని తెలిపారు. చెరువులు నింపడం, ఫీడర్ ఛానల్స్, వాగుల డీసిల్టింగ్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాణ్యం మండలంలో నీటి ఎద్దడి సమస్య ఉన్నప్పటికీ, సిమెంట్ నగర్ ప్రాంతం పైభాగంలో కురిసే వర్షపు నీరు కిందకు చేరి చెరువులను నింపుతుందని వివరించారు. ఈ నీటి వనరులపై తాగునీటి అవసరాలు మాత్రమే కాకుండా పశువులు, పక్షులు కూడా ఆధారపడుతున్నాయని తెలిపారు. గతంలో వర్షాధారంగా మాత్రమే చెరువులు నిండేవని, ప్రస్తుతం నీటి నిర్వహణ చర్యల వల్ల ఆ ప్రాంతాలు సస్యశ్యామలంగా మారి మూడు పంటలు పండుతున్నాయని, గ్రామాల అభివృద్ధి గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైనప్పటికీ భూగర్భ జలాల మట్టం



ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా పాపిలి మండలంలో 20 మీటర్లకు పైగా లోతులో నీరు ఉండగా, 8 నుంచి 20 మీటర్ల మధ్య నీటిమట్టంఉన్నమండలాలు తొమ్మిది ఉన్నాయని తెలిపారు. మొత్తం 165 గ్రామాలు నీటి ఎద్దడినిఎదుర్కొం టున్నాయని వెల్లడించారు. గత10సంవత్సరాల హైడ్రోగ్రాఫిక్ విశ్లేషణ ఆధారంగా నీటి కొరత ఉన్న గ్రామాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాల స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ శాస్త్రీయ విధానంలో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని స్పష్టం చేస్తూ, ప్రజలు, రైతులు, వాటర్ యూజర్ అసోసియేషన్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రతిపాదించిన "3 మీటర్లు 8 మీటర్ల కాన్సెప్ట్" ప్రకారం, వర్షాకాలం అనంతరం భూగర్భ జలాల మట్టం 3 మీటర్లకు పైగా ఉండేలా, ఎండాకాలంలో 8 మీటర్ల కంటే దిగువకు పడిపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## తహసీల్దార్ గా.బాధ్యతలు చేపట్టిన సూర్య ప్రకాష్ ...

మండల కార్యాలయంలో ఘన స్వాగతం...

పారదర్శక సేవలందించడమే లక్ష్యం అని హామీ

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు...



**కరకగూడెం, ఏప్రిల్ 6 ( రన్ న్యూస్)** కరకగూడెం మండల తహసీల్దార్‌గా సూర్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. మండల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. భూ సమస్యలు, ఆదాయ ధృవపత్రాలు వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తానని తెలిపారు....

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నంద్యాల మార్కెట్ యార్డ్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్



**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ & మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్ అన్నారు . సోమవారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మార్కెట్ యార్డులను మళ్లీ పూర్వవైభవానికి తీసుకువస్తామని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో యార్డ్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. యార్డులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, దళారీల ప్రమేయం లేకుండా చూడాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ సహకారంతో నంద్యాల యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యులు, మార్కెటింగ్శాఖఉన్నతాధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు మండల కేంద్రంలో నూతనంగా గ్రామపంచాయతీ వారు ఏర్పాటుచేసినా చెలివేంద్రంనీ ప్రారంభించిన సర్పంచ్ మందా నాగరాజు.

**బూర్గంపాడు ఏప్రిల్ 6 రన్ న్యూస్ ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని నూతనంగా బూర్గంపాడు గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన చెలివేంద్రాన్ని ప్రారంభించిన బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు. & ఉపసర్పంచ్ గుండె వెంకన్న. పాలకవర్గ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం బూర్గంపాడు మండల కేంద్రంలోని గ్రామస్తులకు ప్రయాణికులకు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు బూర్గంపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రనీ బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు ఏర్పాటు చేయించారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బూర్గంపాడు పంచాయతీ సెక్రెటరీ బర్ల ప్రభాకర్ పాలకవర్గ సభ్యులు భజన పెదనాగం& నాగ ప్రవల్లిక & నస్రిన్ గ్రామపంచాయతీ సిబ్బంది అనిల్ దిలీప్ బూర్గంపాడు మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ ఆటో కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా

వైద్య ఆరోగ్య శాఖ,







**వరంగల్ జిల్లా రన్ న్యూస్** వరంగల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు 'జూూ రైట్ ఔూాఖ' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం)పై నిర్వహించిన ర్యాలీలో పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు, ఎన్ ఎస్ ఎస్ కొఆర్డినెటర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు ఆవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి కల్తీలేని సరైన ఆహరం తీసుకొని ఆరోగ్య సమాజ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# పత్తిపాకలో 'గుట్టల' పోరు

**విధ్వంసకర క్రషర్, డాంబర్ ప్లాంట్ పై గ్రామస్తుల్లో పెరుగుతున్న వ్యతిరేకత..!**

**రాజకీయాలకు అతీతంగా ఏకమవుతున్న గ్రామం..**

**'మన గుట్టలను కాపాడుకుందాం' కరపత్రం ఆవిష్కరణ**

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** మా ఊరి గుట్టలు మాకు కావాలి.మా ఊపిరిని పీల్చేస్తున్న క్రషర్లు వద్దు.. అంటూ హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామ ప్రజలు సమరశంఖం పూరిస్తున్నారు. పత్తిపాక శివారులో ప్రకృతి సంపదను కొల్లగొడుతూ, పర్యావరణాన్ని నాశనం చేస్తున్న స్టోన్ క్రషర్ కు వ్యతిరేకంగా గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చేపట్టిన పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు.గ్రామ సెంటర్లో మన పత్తిపాక గుట్టలను కాపాడుకుందాం" అనే నినాదంతో రూపొందించిన కరపత్రాన్ని పార్టీలకు అతీతంగా గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్ కారణంగా ఇప్పటికే గ్రామంలోని ఒక గుట్ట పూర్తిగా కనుమరుగైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు భారీ బ్లాస్టింగ్స్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, పొలాల్లోకి రాయి రప్పలు వచ్చి పడుతుండటంతో వ్యవసాయం గండంలో పడిందని రైతులు వాపోయారు. క్రషర్ల నుండి వచ్చే ధూళి తాటి చెట్లపై పేరుకుపోవడంతో కల్లు గీత వృత్తి దెబ్బతినే స్థితికి వస్తుందన్నారు. సమీపంలోని కుంటలు ధూళి, రసాయనాలతో నిండిపోవడంతో చేపల పెంపకం తగ్గుముఖం పడుతుందన్నారు కొత్త క్రషర్ ఏర్పాటు సన్నాహాలపై ఆగ్రహంఇప్పటికే ఉన్న క్రషర్, డాంబర్ ప్లాంట్ తో నరకం చూస్తున్నామని, ఇప్పుడు మళ్ళీ 'పెద్దగుట్ట'పై కొత్త క్రషర్ ఏర్పాటు చేసేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను సందర్భంగా మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఘంట శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. సహజ వనరుల పరిరక్షణ కోసం గ్రామ ప్రతినిధులు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని, రాష్ట్రస్థాయి పర్యావరణ వేత్తలు ఈ ప్రాంతాన్ని సందర్శించి అక్రమాలను అడ్డుకోవాలని కోరారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందించామని, తక్షణమే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి ప్లాంట్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతులు తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేకపోయినా బలవంతంగా ప్రాజెక్టులు తీసుకురావడం సరికాదని నాయకులు ధ్వజమెత్తారు. ఈ



కార్యక్రమంలో రైతులు పల్లెబోయిన రవి, పల్లెపోయిన సుధాకర్, భాస్కర్, అశోక్ , రవికుమార్, రఘుపతి, శ్రీనివాస్ , పెద్దమనిషి రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బగ్గిరవి, కాంగ్రెస్ నాయకులు బగ్గీ బిక్షపతి,అంకేశ్వరం కుమారస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, చల్ల సమ్మిరెడ్డి,బండ నారాయణరెడ్డి,వైద్యుల తిరుపతిరెడ్డి కొడిమాల సంతోష్, పెండల కిరణ్,ఎర్ర తిరుపతిరెడ్డి లక్కం బిక్షపతి పోతుగంటి సాంబరాజు గడ్డమీది కరుణాకర్ యూత్ నాయకులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీ ఎస్ పీ ప్రచార కరపత్రం ఆవిష్కరణ

**బహుజనుల హక్కుల సాధనకు చారిత్రాత్మక పోరు గర్జన**



**భద్రాచలం, ఏప్రిల్ 6 (రన్ న్యూస్):** భద్రాచలం పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈనెల 14న హనుమకొండలో జరగనున్న 'ఓరుగల్లు పోరు గర్జన' బహిరంగ సభకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బహుజనుల హక్కుల సాధన కోసం వరంగల్ జిల్లా హనుమకొండలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి తాంద్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బహుజనుల గళాన్ని వినిపించేందుకు నిర్వహిస్తున్న ఈ పోరు గర్జన సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పీ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, జిల్లా ఈసీ మెంబర్ కేసుపాక కృష్ణ, సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు ఎస్ కే భాషా, చెన్నం మోహన్, పట్టణ అధ్యక్షులు మైనం ఉమామహేశ్వరరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొండ ప్రమోద్, పట్టణ మండల నాయకులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ



**హనుమకొండ రన్ న్యూస్** శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు 6-4-2026 సోమవారం రోజున స్వామివారికి అర్చన అలంకరణ మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం హనుమాన్ దీక్ష మాలధారణ స్వాములను కలవడానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ స్వాములను కలిసి స్వాములతో భిక్ష చేసినారు పవన్ ను ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు కమిటీ వారు శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమానికి అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కను కుంట్ల రవికుమార్ కరు దశరథ్ కుమార్ గంధ్రతి సుధాకర్ మాదాసు మొగిలి గంట సత్యం తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్, వరంగల్ డి.సి.సి.బి ఇన్‌ఛార్జ్ అయిన చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్

**హనుమకొండ రన్ న్యూస్**ఇన్ఛార్జ్ అయిన చైర్పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన జరిగిన బ్యాంకింగ్ సమీక్షా సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ సాధించిన అద్భుతమైన ఫలితాలను అత్యంత ఘనంగా వేడుకగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, డిడిఎంలు చంద్రశేఖర్ చైతన్య రవి, డిఆర్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ( ఓ ఎస్ డి) విజయ కుమారి, జీఎం ఉష, డిజిఎం అశోక్ పాటు ఏజిఎంలు, 32 శాఖల మేనేజర్లు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఎన్‌పిఏ (ఎన్ పి ఏ ) నియంత్రణ, డిపాజిట్ మొబిలైజేషన్, రుణాల పంపిణీ మరియు గోల్డ్ లోన్ విభాగాల్లో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు గాను, చైర్పర్సన్ ఉన్నతాధికారులు ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ మెమెంటోలతో సత్కరించారు. ఈ విజయ ప్రస్థానంలో భాగస్వాములైన డ్రైవర్లు మరియు టెంపరరీ మెసెంజర్ల సేవలను కూడా ప్రత్యేకంగా గుర్తించి, వారి నిరంతర



సహకారానికి కృతజ్ఞతగా వారందరికీ కూడా మెమెంటోలను అందజేసి . సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమని, అందరి సమష్టి కృషితోనే ఈ మైలురాయిని అధిగమించగలిగామని చైర్పర్సన్ పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఎర్లీ బర్డ్ ఆస్తి పన్నుపై 5 రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలి

**వరంగల్ జిల్లా రన్ న్యూస్** వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్: నగరంలో ఆస్తి పన్ను వసూళ్లను మరింత పెంచేందుకు "ఎర్లీ బర్డ్" పద్ధతిలో అందిస్తున్న 5 శాతం రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. సోమవారం నగర ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ మాట్లాడారు. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూళ్లలో అధికారులు చూపుతున్న కృషిని అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో లక్ష్యాలను పూర్తిచేయాలని కోరారు. నగర అభివృద్ధికి ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తుందని పేర్కొన్న మేయర్, పన్ను చెల్లింపులో ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎర్లీ బర్డ్ రాయితీ ప్రయోజనాలను ప్రతి పన్నుదారునికి చేరవేసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇంకా, బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యం చూపుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డోర్-టు-డోర్ సర్వేలు, ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి వసూళ్లను వేగవంతం చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ, పన్నుదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని మేయర్ సూచించారు. నగర ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. పన్నులను ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, నగరం లో సుమారు రూ. 80 కోట్ల నల్లా



పన్ను బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లు చేపట్టాలని, వివిధ నిర్మాణాలకు చెందిన డీవియేషన్ జాబితా ను టౌన్ ప్లానింగ్ విభాగం వారితో సమన్వయం చేసుకొని అట్టి జాబితాను తెప్పించుకొని వాటికి టాక్స్ రివిజన్ చేసి వసూళ్లు జరిపేలా చూడాలని గత సం.అలా చేయకపోవడం వల్ల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వసూళు జరిపామని ఈ సారి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నామని ఐనప్పటికీ గత సం.తో పోలిస్తే కొంత శాతం తక్కువగా వసూళ్లు జరిగాయని ఇలా జరుగకుండా ఉండడానికి ఇప్పటి నుండి నెల వారి లక్ష్యాలను నిర్దేశించుకుని పన్ను వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య (అడ్మిన్) పన్నుల అధికారి రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మన రాజ్యాంగాన్ని పల్లె పల్లెనా ప్రచారాన్ని చేయాలని ప్రభుత్వాలను కోరిన

**హుస్నాబాద్ రన్ న్యూస్** ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14 ను కేంద్ర ప్రభుత్వం జాతీయ సెలవు దినం గత సంవత్సరం ప్రకటించడం హర్షనీయమని ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు సమాజంలో సమానత్వం కోసం



నిరంతరం కృషి చేసిన మహానుభావుడని ఒక నూతన శిఖణాన్ని ప్రారంభించిన మహనీయుడైన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం జాతీయ సెలవు దినంగా పోయిన సంవత్సరం ప్రకటించడం కేంద్ర కార్యాలయాలకు ఆరోజు దేశవ్యాప్తంగా సెలవులు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని వారు పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటూ భారత రాజ్యాంగాన్ని పల్లె పల్లెన ప్రచారం చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు లిభారత రాజ్యాంగం పది కాలాలపాటు వర్ధిల్లాలి అంటే దేశ రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగంపై ప్రచారం చేపట్టాలని ఆయన అన్నారు రాజ్యాంగం దేశానికి దిక్సూచి అని ఆయన పేర్కొన్నారు

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యత తో నిర్ణీత గడువు లోగా


**చట్ట పరిధిలో పరిష్కరించాలి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ .**




**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 114 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ కు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఎస్పీపేర్కొన్నముఖ్యఅంశాలు :- పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యేప్రతిఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) కె. ప్రకాష్ బాబు , మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఆర్టీఐ అవగాహన సదస్సు

**పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ములుకుల శ్రావణ్ నియామకం.**




**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 6(రన్ న్యూస్)** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా సమాచార హక్కు సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టీఐ అవగాహన సదస్సు అత్యంత విజయవంతమైంది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పలు అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథుల సందేశం: సమాచార హక్కు సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమిషనర్ పర్వీన్, ఆర్టీఐ కమిషనర్లు దేశాల భూపాల, అయోధ్య రెడ్డి, ప్రముఖ సామాజిక విశ్లేషకులు పాల్గొన్నారు. చట్టం యొక్క ప్రాముఖ్యతను, పారదర్శక పాలనలో దాని పాత్రను వివరించారు. ఈ సదస్సులో భాగంగా పెద్దపల్లి జిల్లా బాధ్యతలను అప్పగిస్తూ నియామక పత్రాలను అందజేశారు. పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ములుకుల శ్రావణ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి చేతుల మీదుగా ఈ బాధ్యతలను అప్పగించారు. తన నియామకానికి సహకరించిన నేదురు కుమారస్వామి కి ఈ సందర్భంగా శ్రావణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఆర్టీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు, నియామక పత్రాలను వేదికపై అందజేశారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 6(రన్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బల్మూరి వనిత, బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 1980లో స్థాపించబడిన బీజేపీ నేటి రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగి దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందిందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే లక్ష్యంతో పార్టీ గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నాయకులు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, తడగొండ నర్సన్న, బి గోపాల్, రామగిరి నరేష్, వెల్తూరి రజిత-రాజయ్య, జనగామ సాగర్, ఇరుగురాల శివకుమార్, అంకరి భరత్, పాకాల నర్సింహ రెడ్డి, బియ్యాల మహేందర్, గోగుల రమేష్, అలకుంట మహేష్, కొట్టే నరేష్, సీతకారి గంగరాజు, మీస వికాస్, గణేష్, అంజి, ఆర్రోజు వంశీ, ఆకునూరి తిరుమల, పల్లపు సంపూర్ణ, తీగుట్ల నవీన్, బాలసాని సత్తయ్య, మాద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..